# బ్యాంకింగ్

1. డిపాజిట్లను స్వీకరిస్తూ, పరిశ్రమలు, వ్యక్తులు, సంస్థలకు ద్రవ్యాన్ని అప్పు ఇచ్చే సంస్థలు?

జ. వాణిజ్య బ్యాంకులు

2. వేటిని సమకూర్చే విషయంలో వాణిజ్య బ్యాంకుల ప్రాముఖ్యం ఎక్కువగా ఉంది?

జ. సంస్థాగత పరపతి

3. పొదుపు, పెట్టుబడులను సమన్వయ పరచడానికి తోడ్పడే బ్యాంకులు?

జ. వాణిజ్య బ్యాంకులు

4. వాణిజ్య బ్యాంకులు నిర్వహించే విధులు ముఖ్యంగా ఎన్ని విధాలగా విభజించవచ్చు?

జ. రెండు

5. ప్రజల దగ్గర నుంచి డిపాజిట్లను సేకరించుట, ఖాతాదారులకు రుణాలను మంజూరు చేయుట లాంటివి వాణిజ్య బ్యాంకు ఏ విధిలోకి వస్తాయి?

జ. ప్రాథమిక విధులు

6. వాణిజ్య బ్యాంకుల విధులు?

జ. డిపాజిట్లు స్వీకరణ, అప్పులు ఇచ్చుట

7. నిర్ణీత కాలానికి డబ్బును డిపాజిట్ చేసుకోవచ్చు, కాలాన్ని బట్టి వడ్డీ చెల్లిస్తే అది ఏ డిపాజిట్?

జ. నిర్ణీత డిపాజిట్

8. ఖాతాలో సొమ్మును ఎప్పుడైనా జమ చేయొచ్చు, ఉపసంహరించుకోవచ్చు కానీ చెల్లించే వడ్డీ తక్కువగా ఉండే డిపాజిట్స్?

జ. సేవింగ్స్ ఖాతా

9. పెద్ద మొత్తంలో తరచూ జమచేయొచ్చు, ఉపసంహరించుకోవచ్చు. డిపాజిట్‌పై వడ్డీ ఉండని ఖాతా?

జ. కరెంటు ఖాతా

10. వాణిజ్య బ్యాంకులు స్వీకరించే డిపాజిట్లు?

జ. నిర్ణీత డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతా, కరెంటు ఖాతా

11. ఖాతా దారులు ఓ కరెంట్ డిపాజిట్‌లో ఉన్న మొత్తానికి మించి అదనంగా సొమ్మును తీసుకోవడానికి బ్యాంకు అనుమతించడాన్ని ఏమంటారు?

జ. ఓవర్‌డ్రాఫ్ట్

12. బిల్స్ ఆఫ్ ఎక్సేంజ్ కలిగిన వ్యక్తిని తన బిల్లును హామీ చూపితే బ్యాంకు నుంచి కొంత సొమ్మును ఉపసంహరించుకోవడాన్ని ఏమంటారు?

జ. బిల్స్ ఆఫ్ ఎక్సేంజ్‌లో డిస్కౌంట్

13. ప్రజల నుంచి డిపాజిట్లను స్వీకరిస్తూ, పరిశ్రమలకు, వర్తకులకు, వ్యవసాయానికి, వినియోగదారులకు ద్రవ్యాన్ని అప్పు ఇచ్చి వారికి అనేక విధాలైన సేవలు చేసే ఒక వ్యవస్థీకృతమైన ఆర్థిక సంస్థయే?

జ. వాణిజ్య బ్యాంకు

14. రిజర్వ్ బ్యాంకు ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ. 1935

15. రిజర్వ్ బ్యాంక్ ఏ సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చింది?

జ. 1949

16. రిజర్వ్‌బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

జ. ముంబాయి

17. బ్యాంకులకు బ్యాంకు?

జ. రిజర్వు బ్యాంకు

18. భారతదేశంలో కేంద్ర బ్యాంకు?

జ. రిజర్వు బ్యాంకు

19. రిజర్వు బ్యాంకు ఆశయం?

జ. ద్రవ్య విధానాన్ని రూపొందించి అమలుపరచడం

20. ప్రభుత్వం తరపున వాణిజ్య బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల కార్యకలాపాలను క్రమబద్ధీకరించి పర్యవేక్షణ చేసే బ్యాంకు?

జ. రిజర్వు బ్యాంకు

21. కరెన్సీ నోట్లు జారీ చేయుట, ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించుట, బ్యాంకులకు బ్యాంకుగా ఉండుట, విదేశీ మారకపు నిల్వలకు సంరక్ష కర్తగా వ్యవహరించుట, పరపతి నియంత్రణ, వ్యవస్థాపక విధులు ఏ బ్యాంకు విధులుగా చెప్పొచ్చు?

జ. రిజర్వు బ్యాంకు

SAKSHI

22. కరెన్సీ నోట్లు జారీచేసే హక్కు దేనికి ఉంది?

జ. రిజర్వు బ్యాంకు

23. భారతదేశ ప్రభుత్వపు ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసేది?

జ. రూపాయి నాణేలు

24. భారతదేశ ప్రభుత్వంనకు బ్యాంకరుగా, ప్రతినిధిగా, సలహాదారునిగా వ్యవహరించు బ్యాంకు?

జ. రిజర్వు బ్యాంకు

25. రిజర్వు బ్యాంకునకు ఏ బ్యాంకులను నియంత్రణ చేసే అధికారం ఉంది?

జ. వ్యాపార బ్యాంకులు

26. వ్యాపార బ్యాంకులిచ్చు పరపతి(అప్పు)ని నియంత్రించుటయే ఏ బ్యాంకు ముఖ్య విధి?

జ. రిజర్వు బ్యాంకు

27. వ్యవసాయ రంగ అవసరాలను తీర్చే బ్యాంకు?

జ. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డ్)

28. పారిశ్రామిక రంగ అవసరాలను తీర్చే బ్యాంకు?

జ. భారతదేశ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు- IDBI

29. రిజర్వు బ్యాంకు వ్యవస్థాపక విధులకు ఉదాహరణ?

జ. NABARD, IDBI

30. రిజర్వు బ్యాంకు శాఖ మన రాష్ట్రంలో ఎక్కడ ఉంది?

జ. హైదరాబాద్

31. పది రూపాయల నోట్లపై ఎవరి సంతకం ఉంటుంది?

జ. రిజర్వు బ్యాంకు గవర్నర్

32. 100 రూపాయల నోట్లను జారీ చేసేది?

జ. రిజర్వు బ్యాంకు

33. విదేశీ మారక నిల్వల సంరక్షణ కర్త?

జ. రిజర్వు బ్యాంకు

34. రూపాయి నోట్ల కంటే ఎక్కువ ప్రమాణం కలిగిన నోట్లను ముద్రించి జారీ చేసేది?

జ. రిజర్వు బ్యాంకు

35. దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థకు శిఖరం?

జ. కేంద్ర బ్యాంకు

36. రాయల్ కమిషన్ ఆఫ్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్ సూచన మేరకు 1935 ఏప్రిల్‌లో ఏర్పడ్డ బ్యాంకు?

జ. రిజర్వు బ్యాంకు

37. 1935 ఏప్రిల్‌లో ఏర్పడ్డ రిజర్వు బ్యాంకు ఎన్ని కోట్ల వాటా మూల ధనంతో నెలకొల్పారు?

జ. 5 కోట్లు

38. ఏ చట్టం ప్రకారం అన్ని ముఖ్యమైన కేంద్ర బ్యాంకు విధులను ఇది నిర్వహిస్తుంది?

జ. 1934 భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం

39. 20 మంది డైరెక్టర్లతో కూడిన కేంద్ర డైరెక్టర్ల బోర్డు నియంత్రణ కింద పనిచేసేది?

జ. రిజర్వు బ్యాంకు

40. 2006 ఆగస్టు నాటికి దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీ విలువ?

జ. 23,936 కోట్లు

41. సహకార గ్రామీణ బ్యాంకుల ముఖ్య ఆశయం?

జ. రైతు ఆర్థిక అవసరాలు తీర్చడం

42. కాల పరిమితి ఆధారంగా రైతులకు ఆర్థిక అవసరాలను ఎన్ని విధాలుగా విభజించవచ్చు?

జ. మూడు

43. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలుకు ఇచ్చే రుణాలు?

జ. స్వల్ప కాలిక రుణాలు

44. స్వల్పకాలిక రుణాల కాలం?

జ. 0 నుంచి ఓ సంవత్సరం

45. పశువులు, ఇతర వ్యవసాయ పనిముట్లు కొనుగోలుకు ఇచ్చే రుణాలను ఏమంటారు?

జ. మధ్యకాలిక రుణాలు

46. మధ్యకాలిక రుణాల కాలపరిమితి?

జ. 1 నుంచి 5 సంవత్సరాలు

47. మూలనిధి పనిముట్ల కొనుగోలుకు(ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, మోటారులు)ఇచ్చే రుణాలు?

జ. దీర్ఘకాలిక రుణాలు

48. దీర్ఘకాలిక రుణాల కాలపరిమితి?

జ. 5 నుంచి 10 సంవత్సరాల వరకు

49. రైతులకు ఆర్థిక అవసరాల నిమిత్తం కాలపరిమితి ఆధారంగా రుణాలను మంజూరు చేసేవి?

జ. సహకార గ్రామీణ బ్యాంకులు

50. భారతదేశంలో సహకార పరపతి స్వల్పకాల, మధ్యకాలాల్లో మూడంచెల సమాఖ్య వ్యవస్థగా ఉంటే దీర్ఘకాల రుణంలో ఎన్నంచెల వ్యవస్థగా ఉంది?

జ. రెండంచెల

51. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులనేమంటారు?

జ. సహకార కేంద్ర బ్యాంకులు

52. గ్రామీణ బ్యాంకుల్లో వడ్డీరేటు ఎలా ఉంటుంది?

జ. తక్కువ

53. నరసింహం అధ్యక్షతన ఏర్పాటైన వర్కింగు గ్రూపు సలహాలపై ఏర్పాటైన బ్యాంకులు?

జ. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

54. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్థాపన ?

జ. 1975లో

55. వడ్డీ వ్యాపారస్తుల నుంచి రైతులను కాపాడటానికి నెలకొల్పిన బ్యాంకులు?

జ. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

56. సహకార పరపతి సంస్థలకు అనుబంధ సంస్థలు?

జ. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

57. వాణిజ్య బ్యాంకుల కంటే గ్రామీణ బ్యాంకుల్లో రుణాలపై వడ్డీరేటు?

జ. తక్కువ

58. రైతులకు, వ్యవసాయ కార్మికులకు, కళాకారులకు మాత్రమే రుణాలు ఇచ్చే బ్యాంకులు?

జ. గ్రామీణ బ్యాంకులు

59. రాష్ట్రంలోని 1 లేదా అంతకంటే ఎక్కువ జిల్లాలకు మాత్రమే పరిమితమై ఉండే బ్యాంకులు?

జ. గ్రామీణ బ్యాంకులు